మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 20 మార్చి 2025 — పేజీలు 8

## పదవతరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు

**- జిల్లా ఎస్పీ డి.జానకి**

**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ యాక్ట్ -2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అమలులో వుంటుందని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి బుధవారం ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ కేంద్రం లో 12769 విద్యార్థు లకు 60 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు సమావేశాలు ర్యాలీలకు మైకులు డిజేలతో ఊరేగింపులు దర్నలు ప్రచారాలు నిర హించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బి.ఎన్ ఎస్.ఎస్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంట గ్రామంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్, రోడ్డు ఇరువైపుల మొక్కల నాటిన పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతమందికి పని కల్పించబడిందో, ఎంతమంది కూలీలు పనిచేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో కూలీలు ఉదయం నుంచే పనిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పని ప్రదేశంలో నీడ, మంచినీటి వసతి, ఎండ ప్రభావం తగ్గించేందుకు ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పనుల పొడవు, వెడల్పు, లోతు కొలతలు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఫీల్డ్ అసిస్టెంట్లు వాటిని ఖచ్చితంగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. పూర్తయిన పనుల వివరాలు, కొలతలు, ఖర్చులను మెజర్‌మెంట్ బుక్ లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. కూలీకి సంబంధించిన చెల్లింపులు బ్యాంకు ఖాతాల్లో సక్రమంగా జమ అవుతున్నాయా? అని తెలుసుకుని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కూలీలకు సూచించారు. అర్హులందరికీ ఉపాధి హామీ పనులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్వయంగా కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్లు పంపిణీ చేసి, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. హార్టికల్చర్ సంబందించిన 3 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన మొసాంబి పండ్ల తోటను పరిశీలించి, అధికారుల నుండి తోట నిర్వహణ, దిగుబడి, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు మరింత ఆదాయం లభించేందుకు తోటల్లో అంతర్ పంటలు వేసుకోవచ్చని సూచిస్తూ, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేసుకునేందుకు డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతులను అనుసరించాలని తెలిపారు. తాటికుంట స్టేజి నుండి బింగి దొడ్డి వరకు రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించి, మొత్తం నాటిన మొక్కల వివరాలు తెలుసుకున్నారు. వేసవి నేపథ్యంలో మొక్కలకు తగినంత నీటి సరఫరా చేయడంతో పాటు, సమర్థవంతమైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి, ఏపీఎం సుజాత, ఈసీ నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు నరేష్,ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట

**- రాష్ట్ర బడ్జెట్ పై ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బడ్జెట్‌లో విద్య వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసామని దేవరకద్ర ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు జి.మధుసూధన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేవిధంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సీల ఎబిసిల వర్గీకరణ, బి.సి కుల గణణ బిల్లులు ఆయా వర్గాల ప్రజలకు, వరంగా మారిందన్నారు. ఈ బిల్లులు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకం అన్నారు. బీఆర్ఎస్ బడ్జెట్ అంకెల గారడీతో పెట్టి.. రాష్ట్రాన్ని దివాలా తీపించింది. రైతు బిడ్డ సీఎంగా ఉంటే రాష్ట్ర బడ్జెట్ ఎట్లా ఉంటుందో అట్లే ఉంది అన్నారు. రైతు భరోసా కు 18 వేల కోట్లు.. వ్యవసాయానికి 23 వేల కోట్లు సపరేట్ బడ్జెట్ పెట్టి.. రైతు భరోసా బంద్ చేస్తారని ప్రచారం చేస్తున్న బీఆర్ ఎస్ నోళ్ళు మూయించింది. విద్యకు.. పంచాయితీ రాజ్.. గ్రామీణాభివృద్ధికి భారీ బడ్జెట్ వల్ల.. గ్రామాలను మండలాలకు.. మండలాలను జిల్లాలకు అనుసంధానం చేసే విధంగా రోడ్లు వస్తాయి అన్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ప్రతీ స్కీమ్ లకు ప్రత్యేక బడ్జెట్ పెట్టాం.. అత్యున్నత విద్య కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ త్వరలోనే పనులు ప్రారంభం.. ప్రజలు బుద్ధి చెప్పినా మీరు బుద్ధి తెచ్చుకోకుండా మాట్లాడితే ప్రజలు ఊరుకోరు. ఈ బడ్జెట్ అద్భుతంగా.. మంచి ఆలోచనలతో పెట్టిన బడ్జెట్.. మా సీఎంకు.. మా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మా పాలమూరు జిల్లా ప్రజల తరపున మా ధన్యవాదాలు. పాలమూరు రంగారెడ్డి పథకం లక్ష్మీదేవిపల్లి దాకా నిర్మిస్తాం.. కురుమూర్తి క్షేత్రం పనుల ప్రస్తావన కూడా బడ్జెట్ ప్రసంగంలో చర్చ చేయడం సంతోషం అన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక శిక్షణ

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రత్యేక అవస రాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక మైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం లో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్ కో) సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యే క అవసరాలు గల పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిత సెంటర్లలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పిం చాలని అన్నారు.భవిత సెంట ర్లలో వారానికి ఒకసారి ఫిజి యోథెరపీ సేవలు అందిస్తా రని దీనిని దివ్యాంగ విద్యార్థు ల తల్లిదండ్రులు ఉపయోగిం చు కోవాలని తెలిపారు. దివ్యాంగవిద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని వారికి ప్రత్యేకమై నటువంటి నైపుణ్యాలు పుట్టుకతోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వారు చాలా ప్రతిభావం తులుగా మారుతారని కలెక్టర్ చెప్పారు. అంగ వైకల్యం కలి గిన ఎంతోమంది వారి యొక్క వైకల్యాన్ని జయించి జీవితం లో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఓపికతో సహనముతో పెంచి పెద్ద చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వారికివచ్చేటటువంటి ప్రోత్సాహకాలను విద్యార్థు లకు అందేలా తగు చర్యలు తీసుకొని వారిని సరిగ్గా పోషించాలని సూచించారు. గత ఆగస్టు 24న నిర్వహించి న అసెస్మెంట్ క్యాంపులో నుండి 85 మంది విద్యార్థుల ను గుర్తించి వారికి అవసర మైన పరికరాలకు కొలతలు తీసుకుని ఎన్నో లక్షల విలు వైన ఉపకరణాలను బుధవా రం జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని సీ ఎం ఓ రాజేం దర్ తెలిపారు. కాలి పర్స్, వినికిడి యంత్రములు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సిపి చైర్స్, ఎంఆర్ కిట్స్ మరియు రొలేటర్స్ దివ్యాంగులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడు తూ భవితా సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎస్టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నా మని, భవిత సెంటర్లలో ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వ హిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమగ్ర శిక్ష మరియు అలింకో ఆధ్వర్యం లో అసెస్మెంట్ క్యాంపు నిర్వ హించి విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైనటువంటి ఉచిత సహాయ ఉపకరణా లను పంపిణీ చేస్తున్నామని



తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహి స్తున్నామని ఆయన తెలిపా రు. ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలి యజేస్తూ పంపిణి చేసిన ఉపకరణాలను సరిగ్గా విని యోగించుకొని విద్యార్థులకు గల వైకల్యాలను జయించి వారి లోపల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వా లని కోరారు. ఈ కార్యక్రమం లో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, విద్యా శాఖ అధికారి నాగార్జునరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, అలీంకో సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ వరికరణ బిల్లు అసెంబ్లీలో తీర్మానించడం సరైనది కాదు

### - మలాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గ్యాంగు హన్మంతు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం తెలపడం తో మాలలు పూర్తిగా నష్టపోతున్నారని జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హన్మంతు ఒకే ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టడం సరైనది కాదని దీంతో మాలలు తీవ్రంగా మండిపడ్డారు ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 20కి పెంచాలని గ్యాంగ్ అనుమంతు తెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్ విసిరారు ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని మాలలు రాబోయే కాలంలో తగిన గుణపాఠము చెప్పాలని అన్నారు ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టడం వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు మాలలకు ఏడు శాతం రిజర్వేషన్ ను కల్పించినట్లయితే బాగుంటదని అన్నారు

## ఈనెల 23న సాహితీ వేత్తలకు ఉగాది పురస్కారాలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ, హైదరాబాద్ ప్రమీల శక్తిపీఠం ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్తలకు, వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళలకు ఉగాది పురస్కారాలు, మహిళా శక్తి పురస్కారాలు అందజేయనున్నట్టు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జీ.శాంతా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనంలో ఉదయం 9:30 గంటలకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నామని అనంతరం వివిధ రంగాలలో విశేష కృషి చేసినవారికి పురస్కారాలు అందజేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం తోపాటు కె.బాలస్వామి రచించిన నమో శిల్పి పుస్తక ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు.ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప,విశిష్ట అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డా. నామోజు బాలాచారి, సభాధ్యక్షులుగా ప్రముఖ కవయిత్రి శ్రీమతి చుక్కాయ పల్లి శ్రీదేవి, గౌరవ అతిథులుగా మాజీ జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,ప్రముఖ పద్య కవి డా. నలవోలు నరసింహా రెడ్డి, జాతీయ కవి పొద్దుటూరి ఎల్లారెడ్డి , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ రాజ్ గోపాల్ ప్రముఖ విద్యా వేత్త. లక్ష్మణ్ గౌడ్ హాజరు కానున్నట్లు తెలిపారు. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## హామీలను గాలికొదిలిన బడ్జెట్ : సిపిఎం

**పాలమూరు మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను గాలికి వదిలేసిందని, కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ ఒక ప్రకటనలో విమర్శించారు. విద్య, వైద్య రంగాలకు తగిన కేటాయింపుల్లేవని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సత్వరమే పూర్తిచేసే ఉద్దేశం లేదని, ఉదండాపూర్ నిర్వాసితుల ఆదుకునే ఉద్దేశం ఈ పాలకులకు లేదని బడ్జెట్లో స్పష్టమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు పరిశీలించి అమలు చేయాలని ప్రకటనలో కోరారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండలంలోని ఎంపీపీస్ బుడ్డమర్రి తాండ , పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం మరియు బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లినటువంటి యన్ శృతి ఆత్మీయ వీడ్కోలు, అదేవిధంగా బదిలీపై ఈ పాఠశాలకు వచ్చినటువంటి శేఖర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమానికి నారాయణపేట జిల్లా తపస్ అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి,నరసింహ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొన్నకల్లో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**అడ్డాకుల, మేజర్న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవ%శీ% సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఏఎమ్ఓ దూకుడు శ్రీనివాస్, సీఎం ఓ బైకని బాలు యాదవ్, ఎంఈఓ కురుమూర్తి, ఎంపీడీవో శ్రీనివాసులు తహసిల్దార్ శేఖర్ తదితరులు హాజరై విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలను తిలకించి వారిని అభినందించారు అనంతరం విద్యార్థులకు బహుమతులు చేశారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, ఉపాధ్యాయులు జనార్దన్, రవి నాయక్, జాకీర్, దొరబాబు, స్వాతి తదితరులు పాల్గొన్నారు

## అడ్డాకుల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులందరూ 10 కి 10 మార్కులు సాధించి తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ గురుమూర్తి అమ్మ ఆదర్శ అధ్యక్షురాలు నారాయణమ్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ నూతన కమిటీ ఎన్నిక

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బుధవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.కిరణ్, జిల్లా అధ్యక్షుడు భరత్ హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం యూనివర్సిటీల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తుందని విద్యార్థులకు ఏ సమస్య ఉన్న అండగా నిలుస్తూ అనేక విజయాలు సాధించిన చరిత్ర ఎస్ఎఫ్ఐకి ఉందని పాలమూరు యూనివర్సిటీ ఏర్పాటులో ఎస్ఎఫ్ఐ క్రియాశీలక పాత్ర పోషించిందని అలాంటి నేపథ్యం ఉన్న విద్యార్థి సంఘం విద్యార్థులకు మరింతగా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ఇక్కడ నాయకత్వంపై ఉందని అదేవిధంగా పాలమూరు యూనివర్సిటీలో గత కొన్నేళ్లుగా నూతన కోర్సులకు భవనాలు నిర్మించాలని నిర్మాణంలో ఉన్న భవనాలు వేగంగా పూర్తి చేయాలని అదనపు పీజీ బాయ్స్ వసతిగృహం ఏర్పాటు చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ త్వరగా విడుదల చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు . ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ నూతన కమిటీని ఎన్నుకోన్నారు.,అధ్యక్షులుగా బత్తిని రాము ప్రధాన కార్యదర్శిగా వి.రాజేష్. ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, రామ్ చందర్, శిరీష, సాయి. సహాయ కార్యదర్శులుగా బద్రు రమేష్, విద్యులత, శేఖర్, తోపాటుగా మరో 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాజీ సర్పంచుల అరెస్ట్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల మాజీ సర్పంచులు బుధవారం నాడు గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లుల సాధనలో భాగంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచులను వనపర్తి రూరల్ ఎస్సై అరెస్ట్ చేసినట్లు పెద్దగూడెం మాజీ సర్పంచ్ కొండయ్య తెలిపారు. రాజపేట సర్పంచ్ భర్త జ్యోతి మాధవరెడ్డి, కడుకుంట్ల మాజీ సర్పంచ్ భర్త హరిత బాలకృష్ణ, అచ్చుతాపురం మాజీసర్పంచ్ భర్త శారద ఆశన్న నాయుడు అరెస్టు అయినట్లు ఆయన తెలిపారు.

## సీసీ రోడ్ల పనులు ప్రారంభం చేసిన శ్రీహరి రాజు



**శ్రీరంగాపూర్ మీడియా న్యూస్ :** బుధవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ మరియు పోచమ్మ గడ్డ నందు నూతన సీసీ రోడ్ల పనులు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శ్రీ రంగాపూర్ మండలం అంబేద్కర్ కాలనీ కి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలు ప్రత్యేకంగా మంజూరు చేయించడం జరిగింది.అందులో భాగంగా బుధవారం అంబేద్కర్ కాలనీ నందు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద మంజూరైన 15 లక్షల రూపాయల పనులు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అంబేద్కర్ కాలనీ వాసులు శ్రీ హరి రాజు మరియు జె ఆశన్న లకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. అంబేద్కర్ కాలనీవాసులు వనపర్తి ఎంఎల్ఏ తూడి మేఘారెడ్డి కి ప్రత్యకంగా ఏస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. అదేవిధంగా పోచమ్మ గడ్డ ప్రక్కన గల అమీన్ సాబ్ గడ్డ నందు ఎన్ఆర్ఈజీఎస్ పనులకు శ్రీను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న,కాంగ్రెస్ నాయకులు ఎదుట్ల శీను, చింతలి నాగశేషు, సత్తి, రాము, చింతలి రమేష్, మరియు అంబేద్కర్ కాలనీ వాసులు బాలస్వామి, జె రాముడు, జె ధర్మ రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పీయూలో పలు విభాగాల అధిపతులకు నియామక ఉత్తర్వులు జారి



**మహబూబ్ నగర్ పై మేజర్ న్యూస్ :**–చేసిన ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ గారు, రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప బుధవారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ లో వివిధ విభాగాలకు అధిపతులను నియమిస్తూ వీసీ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ చెన్నప్ప ఉత్తర్వులు జారి చేశారు . బోటనీ విభాగం – డా శివ కుమార్ సింగ్ ,బిజినెస్ మానేజ్మెంట్ విభాగం –డా జావీద్ ఖాన్ ,కంప్యూటర్ సైన్స్ విభాగం – డా సబితా ,ఎకనామిక్స్ విభాగం –డా వెంకట రాఘవేందర్ ,ఎడ్యుకేషన్ విభాగం –డా ఆంజనేయులు మాథమాటిక్స్ విభాగం – సురేష్ ,సోషల్ వర్క్ విభాగం –మాధురి మోహన్ ,జూలోజి విభాగం –డా వేణు ,ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగం – డా రవికుమార్ లను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ రిజిస్ట్రార్ లు పలువురికి అభినందనలు తెలిపారు.

## పియుకు 47.95 కోట్ల నిధులు విడుదల

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వము పాలమూరు యూనివర్సిటీకి కింది బుధవారం బడ్జెట్లు కేటాయించింది . వేతనాల కోసం 12.95 కొట్లు,, యూనివర్సిటీ అభివృద్ధి పనుల కోసం 35 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని పియూ వీసీ జీ ఎన్ శ్రీనివాస్ అన్నారు.మొత్తంగా 47.95 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు.

## విద్యార్థులకు ఉచితంగా బ్యాంకు ఖాతాలు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల విద్యార్థులకు ఉచిత ఖాతాలను తెరుస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ మృదుల్ మోహన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాంక్ ఖాతాలను బ్యాంక్ మేనేజర్ ప్రారంభించారు. పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఖాతాలను తెరిపిస్తున్నట్టు తెలిపారు. మొత్తం ఇప్పటివరకు 41 మంది విద్యార్థుల ఖాతాలను తెరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం కొండయ్య గారు సిఎస్సి మినీ పాయింట్ అరవింద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకి భూమి పూజ చేసిన పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్** :గట్టు మండలం రాయపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన 15 లక్షల సిసి రోడ్ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపురం గ్రామంలో మంజూరి అయిన 15లక్షల సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మాజీ ఎంపిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సిసి రోడ్డు వేయడం వల్ల గ్రామంలో విస్తీర్ణమైన రోడ్లు మంచి డ్రైనేజీ వ్యవస్థ ద్వారా గ్రామం పరిశుభ్రంగా ఉండి గ్రామాలు చాలా అందంగా మారుతాయి అన్నారు గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని పాటించడం ద్వారా ఎలాంటి రోగాలు రాకుండా గ్రామం మంచి వాతావరణంలో ఉంటాయన్నారు కావున గుత్తేదారు సకాలంలో మంచి నాణ్యంతో కూడిన రోడ్డు వేయాలని గుత్తేదారును ఆదేశించారు ఇప్పటికే మండలంలో మంజూరైన సిసి రోడ్డు పనులను ఈ నెల చివరికల్లా అన్ని పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగస్వామి మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు రాముడు సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి పాగుంటప్ప పెద్ద వెంకటేష్ జమ్మన్న తిమ్మప్ప నర్సింలు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభం



**కృష్ణ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కున్సి, ఆలంపల్లి, ఐనాపూర్ గ్రామాలల్లో పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, భగత్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రాల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కావున ఆయా గ్రామాల ప్రజలు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమశేఖర్ గౌడ్, సిద్ధప్ప మాస్టర్, మహదేవప్ప, ఆంజనేయులు గౌడ్,కుర్వ బాల్రాజ్ ,నల్లే సాయిబన్న, అశోక్ గౌడ్, పల్లె సురేష్ , మహేష్, లక్ష్మప్ప, గంగప్ప, ఆశప్ప,రాము, నర్సప్ప, డీలర్ శివరాజ్, మారెప్ప, నాగప్ప,శివ, శంకరప్ప, సురేందర్, శివప్ప, బస్వరాజ్, నారాయణ రెడ్డి, పూజారి బసిలింగం ,భీమ శంకర్,ఆయా గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి

### - రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### - మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వివో వికాసం పథకం యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు బుధవారం అచ్చంపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణాలు రూ.6 కోట్ల వరకు మంజూరు చేస్తారని. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఈ పథకం కింద ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు లబ్ధి పొందవచ్చునని,ఈ ఏడాదికి రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో ప్రభుత్వం రాయితీ రుణాలను ఈ పథకం కింద ప్రభుత్వం మంజూరు చేయనుందని .రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు ఈ యొక్క పథకం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, స్వయం ఉపాధి పథకం ఏర్పరచుకొని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి ఈ యొక్క ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వివిధ మండలాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ తాలూకా ప్రధాన లు,ఉపాధ్యక్షులు ,కార్యదర్శిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చట్టభద్రత చారిత్రాత్మకం

### - ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లింగాలలో సంబరాలు



**లింగాల, మేజర్ న్యూస్:** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రంలో చట్టబద్రత సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య, మండల అధ్యక్షుడు సిద్దు అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో చారిత్రాత్మకంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం లింగాలలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మిఠాయిలను పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రదాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలనే సంకల్పంతో మంద కృష్ణ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ స్థాపించి మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలని ధర్మ పోరాటం ఫలించిందన్నారు. పేదలకు న్యాయం జరగాలి ప్రభుత్వ ఫలాలు అందరికి అందాలనే లక్ష్యసాధనలో మందకృష్ణ మాదిగ 30సంవత్సరాలు అలుపెరుగని సుదీర్ఘ పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తు దేశవ్యాప్తంగా మేధావులు తుదకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేత ప్రశంసలు పొందిన పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనే ఎమ్మార్పీఎస్ కల సకారమైందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య, మండల అధ్యక్షులు సిద్దు, ఉపాధ్యక్షులు పాపకంటి బాబు, ఈశ్వర్, అశోక్, సురేందర్, పరమేష్, రామకృష్ణ, వెంకటయ్య, బొందయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్లు రికవారి, బాధితులకు అందజేత -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 47 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... నూతన టెక్నాలజీ ఆధారంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 47 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 07 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు ఈరోజు అప్పగించడం జరిగింది. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదు అని ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 47 ఫోన్ లను నూతన టెక్నాలజీ సాయంతో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది అందుకు ఐటి కోర్ కానిస్టేబుల్ రమేష్ ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మొబైల్ తీసుకున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధారం జిల్లా పరిషత్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బుద్ధారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు తెలిపారు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వడం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది పాఠశాల హెచ్ఎం విజయ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని పరీక్షలు ధైర్యంగా రాయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రమాదేవి వీరమని చిన్న పద్మ షబీనా సునీత ప్రవీణ మహేశ్వరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు అంతకుముందుకు దామోదర్ రెడ్డి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పుస్తకావిష్కరణలో కూచిపూడి నాట్యం చేసిన తులసి నిధిత లు ఉన్నారు

## వడదెబ్బ నివారణ పై కళా ప్రదర్శన



**నారాయణపేటజిల్లా ప్రతినిధిమేజర్‌న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశానుసారంగా డి.పి.ఆర్. ఓ. రషీద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం ఉదయం నారాయణపేట దామరగిద్ద మండలంలోని తిరుమలాపూర్ ,ముస్తాపెట్ గ్రామాల్లో వడదెబ్బ నివారణపై, అక్షరాస్యతపై ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు. కళాకారులు పల్లె జానప దాలు ద్వారా వడదెబ్బ వల్ల మెదడుకు వాపు వస్తుందని కిడ్నీలు ఊపిరితిత్తులు కాలేయం వాడిపోతుందని తద్వారా గుండెకు రక్తం సరఫరా కాక మూర్ఛ వచ్చి పడిపోతారని తద్వారా అవ యవాలు ఆడక నిరసించి పోతారని అందుకోసం ప్రతి ఒక్కరూ నిమ్మరసం, మజ్జిగ ,పండ్ల రసాలు ,కొబ్బరి నీళ్లు మరియు గంట గంటకు మంచినీళ్లు దాహమేక పోయిన తాగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కోఆర్డినేటర్ తిరుపతి నాయక్, తెలంగాణ సాంస్కృ తిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర నరసిం హ ,ఎర్ర బాలయ్య, చల్లా లక్ష్మి, అరుణ, రాధా, జ్యోతి, సుగుణ, జమీర్, హజార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో జట్టులో ఎంపికైన పిడిని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు.



**గద్వాల మేజర్ న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా సర్వీసెస్ క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ఖోఖో మహిళల జట్టులో జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మవరం జడ్.పి.హెచ్.ఎస్ కు చెందిన ఎ. గౌరీ ని బుధవారము ఉపాధ్యాయ బృందము సిబ్బంది ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మిరెడ్డి, ఉపాధ్యాయులు శేఖరయ్య,సరిత, అబ్దుల్ మజీద్, హబీబా బేగం, వెంకటేశ్వరమ్మ, భారతి, సైరా బాను కళ్యాణి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు బి,దీప



**మాగనూరు మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీప ఎంపికైనట్లు నారాయణపేట జిల్లా డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత జనవరి 23 24 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ మహిళా రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయ్యారని తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనున్నారు. ఈమె మక్తల్ మండల కేంద్రంలోని (జిపి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీపను నారాయణపేట జిల్లా క్రీడల అధికారి డివై ఎస్ఓ వెంకటేష్ శెట్టి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాగనూరు,మక్తల్ మండలం ఎంఈఓలు ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

# పది పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ తెలిపారు. మండల కేంద్రమైన లింగాలలో రెండు పరీక్ష కేంద్రాలలో 296 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ లో 180 మంది విద్యార్థులు ఉండగా పరీక్ష సూపర్డెంట్ గా రామ్ సింగ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా రజాక్ లను నియమించారు. జడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రం యందు116 మందికి గాను సూపర్డెంట్ గా నరేందర్ రెడ్డి, డిపార్ట్మెంట్ అధికారిగా శేఖర్ నియమితులయ్యారు. జడ్పీహెచ్ఎస్ లింగాల బాలురు 79, బాలికలు 28, మొత్తం 107, అంబటిపల్లి హై స్కూల్ బాలురు 31, బాలికలు 12, మొత్తం 43, టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్(బాలురు)78, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల 35, కేజీబీవీ 33 మంది మొత్తంగా 296లో బాలురు 188 బాలికలు116 ఉన్నారు. ఏప్రిల్ 4 వరకు కొనసాగే పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9:30 గంట లకు ప్రారంభమవుతుందని ఐదు నిమిషాలు ఆలస్యమైతే 9:35 వరకు విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. క్వశ్చన్ పేపర్ లీక్ కాకుండా ఇంటర్ తరహాలో ప్రశ్నాపత్రంపై ఈసారి క్యూఆర్ కోడ్ తో పాటు ఒక సీరియల్ నెంబర్ ఉంటుందన్నారు. ఓఎంఆర్ పత్రంపై ముద్రించిన వ్యక్తిగత వివరాలను విద్యార్థులు పరిశీలించుకోవాలని సరిగా లేకపోతే ఇన్విజిలేటర్లకు తెలయజేయాలని సూచించారు. ఓఎంఆర్ పత్రంపై ఉన్న గడిలో ఆన్సర్ బుక్లెట్ సీరియల్ నెంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. ప్రశ్నపత్రం ఇవ్వగానే ప్రతి పేజీ పైన హాల్ టికెట్ నెంబర్ రాయాలన్నారు. ఆన్సర్ బుక్ లెట్ పై మాత్రం హాల్ టికెట్ నెంబర్, పేరు రాయడం గాని సంతకం చేయరాదన్నారు. మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని పేర్కొన్నారు. 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ఇస్తారని సైన్స్ పరీక్షను ఈసారి రెండు వేరువేరు రోజుల్లో (భౌతిక, జీవశాస్త్రాలు) నిర్వహిస్తారని ఈ రెండు పరీక్షలకు 12 పేజీల బుక్ లెట్ ఇస్తారన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకొని ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.

# వీరనాగు శతకం పుస్తకం ఆవిష్కరించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలోని దామోదర్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో గ్రామానికి చెందిన చిక్కుంద్ర రవి రచించినవీరనాగు శతకం పుస్తకాన్ని మధిర మల్లమ్మ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత్వం అనేది లక్షలాదిమంది పై ప్రభావితం అవుతుందని అన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ చుక్కోంద్రా రవి చిన్న వయసులో గ్రామీణ ప్రజల జీవన విధానం సామాజిక అసమాన తలను జీవకోటికి ప్రాణమైన నీళ్లను సాహిత్యం గా తీసుకొని వీరనాగు శతకం రచించడం అభినందనీయం అని అన్నారు చిన్ననాటి నుండి తాను పెరిగిన పరిస్థితులను గ్రామీణ ప్రజల కష్టాలను క్లుప్తంగా చూస్తూ ఈ ప్రాంత రైతులు ఒకప్పుడు వర్షం పై ఆధారపడే వ్యవసాయాన్ని చూసి చలించిపోయిన నేను అపర భగీరథ ప్రయత్నంతో కృష్ణా జలాలను తీసుకొచ్చిన వైనాన్ని రవి వివరించారని కొనియాడారు వీరభాగ శతకం సామాజిక శతకంగా చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు వనపట్ల సుబ్బయ్య సభ అధ్యక్షులు వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శిఖామణి సంపాదకులు సంధ్య ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు డాక్టర్ కే వీరయ్య విప్లవ ఆనం తోజు మోహన్ కృష్ణ రామ్మూర్తి భరద్వాజ్ అమర్నాథ్ శ్రావణ్ కుమార్ ఉన్నారు

# నిర్సనగండ్ల దేవాలయ బ్రహ్మోత్సవాల్లో అక్రమాలు జరుగకుండా చూడాలి



**చారకొండ: మేజర్ న్యూస్** మండల పరిధిలోని సిర్సనగండ్లలోని సితారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ నెలలో జరిగే బ్రహ్మోత్సవాల్లో అక్రమాలు జరుగకుండా చూడాలని గిరిజన సంఘం మండల నాయకుడు సరిరాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గిరిజన సంఘం నాయకులు తహసీల్దార్ సునితకు అందజేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం మండల నాయకుడు సరిరాం మాట్లాడుతూ బ్రహోత్సవాలు సమీపిస్తున్న దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు బ్రహ్మోత్సవాల టెండర్లను సక్రమంగా నిర్వహించకుండా ఇప్పటికే రెండుసార్లు రద్దు చేశారని అన్నారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో గుట్ట దిగువన దుకణాలు పెట్టుకున్నందుకు వారి వద్ద ఆలయ సిబ్బంది రూ. 5 వేల నుంచి 10 వేల వరకు వసులు చేసి భయబ్రాంతులకు గురి చేశారని అన్నారు. ఏప్రిల్ నెలలో జరగబోయో బ్రహ్మోత్సవాల్లో ఈలాంటివి పుణరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, తదితర మౌళిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు హన్మంతునాయక్, జూమ్లానాయక్, రవినాయక్, శంకర్ నాయక్, కసీమార్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పవన్నాయక్, రాజ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- మండలానికి రెండు కోట్ల 80 లక్షల నిధులు మంజూరు**

**- ఎంపీ డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపిన మండల బిజెపి శాఖ**




**కోయిలకొండ మెజర్ న్యూస్,:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వీరంపల్లి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎంపీ డీకే అరుణ మండలానికి రెండు కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు చేయడంతో బుధవారం మండల కేంద్రమైన కోయిల్కొండ లోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో మండల బిజెపి నేతలు పెద్ద ఎత్తున హాజరై టపాసులు పేలుస్తూ ఎంపీడీకే అరుణకు, భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీకే అరుణ నిధులతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు ఎంపీడీకే అరుణఅధిక నిధులు తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు గార్లపాడు వెంకట్రామిరెడ్డి, జిల్లా బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు గోవిందు నాయక్, మండల బిజెపి నాయకులు ఆనంద్ రెడ్డి, రాములు, శ్రీధర్, వింజమూర్ అనంతయ్య, బి రాములు, యాదిరెడ్డి ఇబ్రహీంనగర్ వీరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు పరీక్ష ప్యాడ్లు వితరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణలో 2025విద్యా సంవత్సరానికి పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21నుంచి ఏప్రిల్ 4వరకు జరగనున్న నేపథ్యంలో మండల పరిధిలోని పోమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొందుటి నరేష్ పరీక్ష ప్యాడ్లు,పెన్నులు వితరణ చేశారు.ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డిలను ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ధారా రామచంద్రయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాములు,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పొన్నకల్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లో బుధవారం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఎస్ సీ పీ ద్వారా మంజూరైన నిధులతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హేమవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో సీసీ రోడ్డు పనులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మల్లారెడ్డిపల్లి గేటు నుంచి ఇప్పటూర్ వరకు సీసీ రోడ్డు ఎన్నోఏళ్ల నిరీక్షణ అని,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవతో సిసి రోడ్ మంజూరు అయిందని,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ఎంపీడీవో జయరాం నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవులు, సురేందర్, పంచాయతీ కార్యదర్శి కల్పన,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కోయిల కొండ మేజర్ న్యూస్.** మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఎన్ఆర్ఇ జీఎస్ నిధుల కింద మంజూరైన నిధులతో సిసి రోడ్డు పనులను చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రవి. సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి. సత్యపాల్ రెడ్డి. కే సి రెడ్డి. సత్యనారాయణ. బాలయ్య గౌడ్. మధుసూదన్ రెడ్డి. సాయిలు. వెంకటయ్య. నరేందర్ రెడ్డి .నర్సింలు. పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పెంచాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే సంక్షేమ పథకాలను పెంచాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి సి. రాజు, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్ లు డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీ లోని మార్ఫ్ భవనం ఆవరణలో హెచ్ 74 టి యు సి ఐ మూడవ రాష్ట్ర మహాసభల గోడపత్రికను టి యు సి ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక శాఖ కార్యాలయంలో వేలాదిమంది సంక్షేమ పథకాలకై దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. అనేక ఏండ్లుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను మంజూరు చేయకుండా ఆ శాఖ అధికారులు పెండింగ్లో ఉంచారని ఆయన ఆందోళన చెందారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన డబ్బులు గత 20 సంవత్సరాల క్రిందట నిర్ణయించిన వాటిని అమలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ, ఇతర కార్మిక రంగాల కార్మికులకు సంక్షేమ పథకాలను పెంచుతూ డబ్బులను ఇవ్వాలని రాజు డిమాండ్ చేశారు. ఈనెల 15న మహబూబ్ నగర్ లో జరుగు మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయుటకు భవన నిర్మాణ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు జిలాని, సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి కే. రాజన్న, నాయకులు సామెల్, కురుమన్న, ప్రేమరత్నం, మసలమని, సత్యనారాయణ,పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**- విద్యారంగానికి 23,108 కోట్లు (7.57%) నిధులు కేటాయించడం విద్యార్థి లోకానికి త్రివ అన్యాయం**

**- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 - 2026 సంవత్సర మొత్తం బడ్జెట్. 3,04,965 కోట్లు. విద్య రంగానికి కేవలం 23,108 కోట్లు (7.57%) నిధులు కేటాయించడం విద్యార్థి లోకానికి త్రివ అన్యాయం చేస్తుందని బుధవారం ఓ ప్రకటనలో అన్నారు. ప్రజా ప్రభుత్వం లో ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి నోచుకోదా.? ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తాం అన్న మాట ప్రభుత్వం మర్చిపోయిందా. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి నికి 30% నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన ఇప్పటికీ విద్యారంగా సమస్యలు పరిష్కారం కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 నెలలు కానున్న విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా విచారకరం. ఇది విద్యా రంగంలో పాలనాపరమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. మంత్రిని నియమించడం ద్వారా విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత దృష్టి సారించగలుగుతుందని అభిప్రాయ పడ్డారు. కావున తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ బడ్జెట్లో విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సీఐటీయూ డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆశా వర్కర్లకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ కనీస వేతనం 18 వేలు ను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ వెంకట్రామిరెడ్డి, బాల్ రామ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు ఉదయం ఏడు గంటలకే ఆశా కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ముందు చేరుకొని తమ ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు పద్దెనిమిది వేల రూపాయల వేతనం చెల్లిస్తానని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటివర కు ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు .కార్మిక వర్గంపై గత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలే, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా వ్యవహరించవద్దని హితవు పలికారు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి పిఎఫ్ ఈయస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాల మణి గౌరమ్మ మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్ణయించి వెంటనే అమలు చేయాలని , ఏఎన్ సి, పిఎన్ సి తదితర టార్గెట్లను విధించి తమను ఇబ్బందులకు గురి చేయవద్దని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ గా నిర్ణయించి అమలు చేయాలని తదితర న్యాయబద్ధమైన డిమాండ్ల గురించి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు, ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆశా వర్కర్లకు కూడా పని భారాన్ని తగ్గించినట్లు అవుతుందని అన్నారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ ల అందజేశారు .ప్రభుత్వం నేటి అసెంబ్లీలో ఆశ సమస్యలు పరిష్కరించని యెడల ఈనెల 21 న పిహెచ్ సీ ల ముందు జరిగే ధర్నాలకు 24 న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశాలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ మెడలు వంచి ఫిక్స్ వేతనం సహా ఇతర హామీలు సాధించుకునే వరకు దీర్ఘ కాలంలో పోరాడాలని పిలుస్తూనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు మమత, శ్రీదేవి ,పార్వతి అనురాధ రాధిక, విజయలక్ష్మి, నాగమణి, శశికళ, అనురాధ,ధర్మోని జ్యోతి, జొన్నల జ్యోతి రాధిక,తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ రైల్వే స్టేషన్లో రద్దు చేసిన ఏడు ట్రైన్లు ఆపాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** కృష్ణ రైల్వే స్టేషన్లో రద్దు చేసిన పలు ముఖ్యమైన ఏడు ట్రైన్లను ఆపాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్, జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు , ప్రయాణికులు కృష్ణ రైల్వే స్టేషన్ నుండే వివిధ రాష్ట్రాలకు రాకపోకలు సాగిస్తుండేవారన్నారు. నారాయణ పేట జిల్లాలోనే ఎకైక కృష్ణ రైల్వే స్టేషన్ మీదుగా నడుస్తున్న రైళ్లు కరోనా కారణంగా రాయలసీమ, వారణాసి, ముంబై ఎక్స్ప్రెస్, చెన్నై, కూర్ల ఎక్స్ప్రెస్ ముఖ్యమైన ఏడు ట్రైన్లు రైల్వేస్టేషన్ లో నిలపకపోవడంతో నియోజకవర్గం ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కృష్ణ లో స్టేషన్ ఉన్న రాయిచూర్ రైల్వే స్టేషన్ నుంచి ఇతర ప్రదేశాలకు ప్రయాణించేవారన్నారు. కృష్ణ లో వాటరింగ్ సౌకర్యం ఉన్నందున పలు రైళ్లు అవుతున్నారు కానీ స్టేషన్ టికెట్ మాత్రం ఇవ్వడం లేదని, టికెట్లు పునరుద్ధరించాలన్ని , కృష్ణ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు రద్దు చేసిన ఏడు రైళ్లను పునః ప్రారంభించాలని పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఆనంతరం రైళ్ళు నిలుపుదల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప,మాజీ సర్పంచ్ రాధమహదేవ్, డీకే కృష్ణప్ప, మాజీ ఉపసర్పంచ్ సురేష్, బి శంకరప్ప, బాలరాజు , శంకర్, శక్తి సింగ్,నాగేంద్ర, నర్సిరెడ్డి గౌడ్, ప్రతిపక్ష నాయకులు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్

**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. జిల్లా లో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యార్థులు వ్రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మురివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలు

### -పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి - డిఈఓ- ప్రవీణ్

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో 60 పరీక్షాకేంద్రాలలో నిర్వహిస్తామని జిల్లా విద్యా శాఖాధికారి ఎ. ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సంవత్సరం అన్ని పేపర్లకు 24 పేజీల సమాధానపత్రం మరియు సామాన్యశాస్త్రానికి 12 పేజీల సమాధానపత్రం ఇవ్వబడతాయని తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్న రోజులలో ఉదయం 8.00 గంటలనుండి మధ్యాహ్నం 1.30 వరకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయ బడతాయనీ, 144 సెక్షన్ అమల్లో ఉంటుందనీ వారు తెలియజేసారు. పరీక్షాకేంద్రాల సమీపంలోకి అధీకృత సిబ్బంది, పోలీసు మరియు విద్యాశాఖ అధికారులకు మినహా ఇతరులకు ప్రవేశం నిషేధించబడిందనీ వారు తెలియజేసారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షుడు




**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లో మంగళవారం రాత్రి ఆదివాసి ఎరుకల కుటుంబానికి చెందిన ఎలుసరి రామస్వామి, శివకుమార్, కొండమ్మలను అదే గ్రామానికి చెందిన కావలి చంద్రశేఖర్ కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ తీవ్రంగా కొట్టి గాయపరిచిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఎలుసరి కృష్ణయ్య ఏకలవ్య డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని శిక్షించాలని కోరుతూ అడ్డాకుల పోలీస్ స్టేషన్ లో బుధవారం బాధితులతో కలిసి ఫిర్యాదు చేశారు. కాగా దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు మానవతావాదులు ఇటువంటి సంఘటన ఖండించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో తిరుమలేష్, బాలరాజు,ప్రసాద్, సుదర్శన్ బాలరాజు, మంగరాయి వెంకటేష్, ఎలుసరి మురళి ఎలుసరి ఆంజనేయులు, పెద్ద బాలయ్య, కొండన్న, చిన్న బాలయ్య, కృష్ణయ్య, అంజన్న, శాంతన్న, భీమన్న మొగిలి, శ్రీనివాసులు, మహేష్ తదితరులున్నారు

## బాలింతరాలు మృతికి కారకులైన వారిని శిక్షించాలి

### - న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బాలింతరాలు మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత శ్యామల (23) మృతి చెందినట్లు వారు ఆరోపించారు, సంఘటన స్థలానికి ఎమ్మెల్యే రావాలి అంటూ పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. రాస్తారోకో వద్దకు వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, కల్వకుర్తి, వంగూరు, ఊరుకొండ, వెల్దండ, చారకొండ మండలాల ఎస్సైలు మాధవరెడ్డి, మహేందర్, కృష్ణ దేవ, కురుమూర్తి, శంషుద్దీన్‌లు చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు, ఆందోళన విరమించకపోవడంతో ఎమ్మెల్యే నారాయణరెడ్డి దృష్టికి విషయం రాగ ఆయన బాధితుల వద్దకి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ను పంపించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబానికి ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగం, పిల్లల చదువులకు ఉచిత విద్య తో పాటు మరికొంత ఆర్థిక సాయం అందిస్తామని తెలపడంతో ఆందోళన విరమించారు. అంతకుముందు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మార్చురీలో శ్యామల మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింతలు మరణిస్తున్నారని మండిపడ్డారు, శ్యామల మృతి పై, ఆసుపత్రిలో జరుగుతున్న వైద్యుల నిర్లక్ష్యం పై సంబంధిత శాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి ల దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో టిఆర్ఎస్, బీజేపీ,సీపీఎం నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో బాలింతలు మృతి చందడం బాధాకరమన్నారు. రోడ్డుపై ధర్నా నిర్వహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచాయి, పోలీసులు జోక్యం చేసుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## పగటి పూట ఇల్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్** తాగుడుకు, జల్సాలు, కోడి పందేలు ఆడుటకు ఆడటం, ఇతర వ్యసనాలకు అలవాటుపడి త్వరగా ఎలాంటి కష్టం చేయకుండా డబ్బులు సంపాదించాలని తప్పుడు దారిలో గొర్రెల దొంగతనం చేసి పోలీసులకు పట్టుడి జైలుకు వెళ్ళిన సంఘటన పానగల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. గతంలో జైలుకు వెళ్ళిన సమయములో జైలులో జడ్చర్లకు చెందిన మూర్తి పరిచయమయ్యిడు. తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనం చేస్తే బంగారు, వెండి వస్తువులు, నగదు దొరుకుతాయి. బంగారు, వెండి వస్తువులను అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించాడు. అతని మాటలకు ఆశపడిన నిందితులను పగటి పూట తాళం వేసి ఉన్న ఇళ్ళపై రెక్కి నిర్వహిస్తారు. పథకం ప్రకారం ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగుల గొట్టి బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు, నగదును దొంగిలించుకు పోవడం అలవాటుగా 8మార్చుకున్నారు. నేరస్తుల వివరరాలు: %ూా%1 జలగరి ముత్తు %ూ/శీ ఞఘవ% ఆనంద్, వయసు: 31 సంవత్సరాలు, కులం: జలగరి, వృత్తి: మేస్త్రి, %=/శీ% ప్యాటగడ్డ, వనపర్తి టౌన్, %ూా%2 దుల్లోల రాజు 5/0 చంద్రయ్య, వయస్సు: 30 సంవస్తరాలు, కులం: తెలుగు, వృతి: మేస్త్రి, %=/శీ% గాంధీనగర్ కాలనీ, వనపర్తి టౌన్. %ూా%3 బొల్లిమోని అంజి ఏ స్వామి 5/0 శ్రీనివాసులు, వయసు: 26 సంవత్సరాలు, కులం:బోయ, వృత్తి: మేస్త్రి మరియు డ్రైవర్ %=/శీ% శ్రీనివాసపురం గ్రామం వనపర్తి మండలం. %ూా%4 కిట్టు పై వ్యక్తులు చేసిన నేరములు: 16 దొంగతనం కేసులు వనపర్తి జిల్లాలో, 08 దొంగతనం కేసులు నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ మండలాల్లో పాల్పడి బంగారు, వెండి, నగదులను దోచుకున్నారు. ఈ విధంగా దొచుకున్న సొమ్మునుజల్సాలకు వినియోగించుకున్నారు. నేరస్తుల నుండి స్వాదీనం: 5 తులాల బంగారం, 3 లక్షల రూపాయలు. స్వాధీనం నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అభినందించి నగదు రివార్డు అందజేశారు సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి సీఐ,కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, చిన్నంబావి ఎస్సై, జగన్ వీపనగండ్ల ఎస్సై, రాణి, సిసిఎస్ ఎస్సైలు,జయన్న, రామరాజు. ఏ ఎస్సై, తిరుపతి రెడ్డి , ఐటి కోర్ సిబ్బంది, గోవింద్ మురళి కానిస్టేబుళ్లు, మురళి,సమరసింహా రెడ్డి, అభిషేక్, రాజ మోహన్,నవీన్ గౌడ్,రాంగోపాల్ వర్మ, అశోక్,అరవింద్, పోలీస్ ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి సిఐ కృష్ణ ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇ - హెచ్. ఎం. ఐ. ఎస్ మాడ్యూల్స్ పై శిక్షణ

### -రోగుల వివరాలు ఇ -హెచ్ఎంఐఎస్ ఫోర్టల్ లో నమోదు చేయాలి

### -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇ - హెచ్ఎంఐఎస్ పోర్టల్ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పోర్టల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలియజేశారు. మొదటగా అవుట్ పేషెంట్ మాడ్యూల్లో రోగి యొక్క ఆధార్ కార్డు, అభ కార్డు నెంబర్ ఎంట్రీ చేసి, ఐడి కార్డు లేని రోగులకు మాన్యువల్ గా వివరాలను నమోదు చేయాలని వైద్యాధికారి మాడ్యూల్ లో రోగుల అనారోగ్య సమస్యలు,లా బ్ పరీక్షల వివరాలు, మందులు ఎన్ని రోజులు ఇవ్వాలి అని నమోదు చేయాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ మాడ్యూల్ లో రోగికి చేసిన పరీక్షలు, ఫలితాలు ఫార్మసిస్ట్ మాడ్యూల్లో ఏ రోగి కి ఏన్ని మందులు, ఎన్ని ఇచ్చారు అనే వివరాలు నమోదు చేయాలని . రోగుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడం వలన రోగి ఏ ఆసుపత్రికి వెళ్లిన ఆ రోగి అనారోగ్య సమస్యలు, చికిత్స వివరాలు ఆన్లైన్లో లభిస్తాయని ఈ పోర్టల్ లో నమోదు చేయడం వల్లన ఏ ప్రాంతంలో ప్రజలు ఏ అనారోగ్య సమస్యల వలన బాధపడుతున్నారు, ఏ మందులు ఎక్కువగా వినియోగిస్తున్నారు అనే వివరాలు తెలియడం వలన ముమ్మందు ప్రభుత్వానికి సరైన కార్యాచరణ ప్రణాళిక చేయడానికి సులభతరం అవుతుందని రోగులు ఏ ఆసుపత్రికి వెళ్ళిన గతంలో చేయించుకున్న చికిత్స వివరాలు ,రిపోర్టు తీసుకువెళ్లాల్సిన అవసరం లేదు అని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, ఎఫ్ ఎం ఎస్ సర్వీస్ ఇంజనీర్ నరేష్, డిడిఎంలు సందీప్, నవీన , జిల్లా ఫార్మసీ సూపర్వైజర్ సురేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసిస్టులు, పర్యవేక్షణ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రానికి చెందిన నకినమోని పుల్లయ్య( 75 ) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేశ్ రావు మాజీ సర్పంచ్ అక్కి లావణ్యఎల్లగౌడ్ వెళ్లి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు అక్కి గెల్వయ్య, సత్తయ్య రమేష్ రాఘవేందర్ బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మురళిమధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 23వ వార్డు కు చెందిన దాసరాజుల మహేష్ మంగళవారం మరణించాడు, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం రోజు ఉదయం వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించాడు మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, పసుల రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, ఎండీ జోహెబ్ హుస్సేన్, స్టార్ రహీం, జిఎమ్ గౌస్, విష్ణు సాగర్, నరేష్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో బాలానగర్ 4వ వార్డులో మరణించిన ఫాతిమా కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో బాలానగర్ 4వ వార్డుకు చెందిన ఫాతిమా ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది బి పరుశురాం కె నరేందర్ లక్ష్మణ్ రాజు నారాయణ బాలు తిరుపతయ్య ఎల్లపు చిన్నయ్య అందరు కలిసి మరణించిన ఫాతిమా మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్** కుత్నేపల్లి గ్రామ పంచాయతీలోని బోడగుట్ట తండాకు చెందిన అంగోత్ హన్మీ బాయి(72)అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లోకుర్తి ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గా మహేశ్వరి, అడిషనల్ కలెక్టర్గా రాజు, డీఈవోగా సుభాష్, ఎంఈఓ గా నందిని, ప్రధానోపాధ్యాయురాలుగా వనితలు వ్యవహరించారు. గోపీచందు, సూర్య గణేష్ నవీన్ రైసా సమీరా వైదేహి భానుప్రియ శ్రీలత అపర్ణలు టీచర్లుగా వ్యవహరించారు . ప్రతిరోజు టీచర్లకు అధికారులకు ఎదురయ్యే అనేక అనుభవాలను పొంది ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, పిడంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ,నర్సాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజప్ప, చాకలోనిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, కాన్కుర్తి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ సత్యనారాయణ రెడ్డి ,పాఠశాల అధ్యాపక బృందం శశిపాల్ రెడ్డి, విశ్వేశ్వర్, శ్రీమతి మణిమాల, భాగ్య, నవిత , పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి లాల్ బి తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు ఎకరాకి 20 వేయిల రూపాయ లు నష్టపరిహారం ఇవ్వాలి : సిపిఎం



**పాలమూరు మేజర్ న్యూస్ :** భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరుబావుల్లో నీరు లేక వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయని, ఎండిన పంటలకు ప్రతి ఎకరాకు 20వేల రూపాయలు ఇచ్చి రైతుల నాదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల నాయకులు వి హనుమంతు, భగవంతు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని కోడూరు, మాచన్ పల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎండిపోయిన పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులతో చర్చించారు. కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే గ్రామాలలో పర్యటించి రైతుల పొలాలను పరిశీలించి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఆశలకు ఫిక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి -ఆశాల నిరసన ప్రదర్శనలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు




**పాలమూరు మేజర్ న్యూస్:** ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జరిగిన సభలో ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు మాట్లాడారు. పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాటిటీ, పెన్షన్ అమలు పరచాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్ తగ్గించి, మోసం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దీప్లా నాయక్, ఎన్.కురుమూర్తి, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న, ఆవాజ్ జిల్లా నాయకులు జహంగీర్,ఆశ యూనియన్ జిల్లా నాయకులు సావిత్రి ,పద్మ యాదమ్మ, హైమావతి, రాధా, సౌజన్య, అనంతమ్మ, అమృత ,పద్మ, కాంతమ్మ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఖో ఖో జట్టు కెప్టెన్ గా బి.రూప ఎంపిక




**మక్తల్ మేజర్ న్యూస్** గత జనవరి 23 నుండి 24 వరకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరిగిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి మహిళల ఖో ఖో ఎంపికలో మండల పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడిగా పని చేస్తున్న బి.రూప పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను, క్రీడా మెలకువలను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ మహిళల ఖో ఖో పోటీలకు, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో జట్టు కెప్టెన్ గా ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్‌ఎం, జి .వెంకటయ్య సంతోషాన్ని వ్యక్తపరుస్తూ బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. మక్తల్ పట్టణానికి చెందిన విశ్రాంత పీఈటి బి.గోపాలం పెద్ద కూతురు ఎన్ ఐ ఎస్, ఖో ఖో కోచ్ పిడి, బి .రూప ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి మహిళల ఖో ఖో పోటీలకు ఎంపికైన బి.రూప ఈ నెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ మహిళ ల తెలంగాణ ఖో ఖో జట్టు కెప్టెన్ గా, క్రీడాకారిణిగా ఆడుతుందని పాఠశాల జిహెచ్‌ఎం, జి .వెంకటయ్య తెలిపారు.ఢిల్లీ లో జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడలకు తెలంగాణ రాష్ట్ర జట్టు కెప్టెన్ గా మక్తల్ పట్టణానికి చెందిన పీడీ బి. రూప ఎంపికై నందులకు ,మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకుడు బి. కొండయ్య, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, విలియం,జిల్లా డివైస్ ఓ వెంకటేష్ ,జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి,బి. గోపాలం ,వివిధ జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, పి .నర్సింహ గౌడ్, రమేష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

## నిరుద్యోగుల స్వయం ఉపాధికి రాజీవ్ యువ వికాసం ఓ వరం



**కృష్ణ మేజర్ న్యూస్ :** నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశం కల్పించే రాజీవ్ యువ వికాసం పథకం ఓ వరమని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె సురేష్ అన్నారు. బుధవారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులకు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించకపోవడంతో వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని మండిపడ్డారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకంతో శుభవార్త చెప్పడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువతకు ప్రభుత్వం రాయితీ పై రుణాలు ఇచ్చే ప్రక్రియ ఈ నెల 17 న ప్రారంభించారన్నారు. ఈ పథకానికి సూమారు 6 వేల కోట్ల అమలుతో రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల అర్హులైన లబ్ధిదారులు రాజీవ్ యువ వికాసం పథకం సంబంధించిన వెబ్సైట్ లో, మీసేవ కేంద్రాలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా ఈ పథకం ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి సీనియర్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువతకు ఈ పథకం సువర్ణ అవకాశమని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ట్యాక్సీల పేరుతో వేధించడం తగదు - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట మున్సిపాలిటిలో అధికారులు ట్యాక్సీలు వసూలు పేరుతో ప్రజలను వ్యాపారులను వేధించడం సరికాదని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒకప్రకటణలో అధికారుల తీరును తప్పుపట్టారు.ప్రభుత్వం వత్తిడితో మున్సిపల్ అధికారులు వ్యాపారులు, ప్రజలతో ట్యాక్సీ లను ముక్కుపిండి వసూలు చేస్తున్నారనీ అన్నారు. ట్యాక్సీ వసూలుకు బిజెపి వ్యతిరేకం కాదని అన్నారు.కానీ అధికారుల తీరే సరిగ్గా లేదని అన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ట్యాక్సీ చెల్లించడం లేదని దుకాణాలను సీజ్ చేయడం సమంజసం కాదని మండిపడ్డారు .అధికారులు ప్రజలను,వ్యాపారులను వేదిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## బిసి, ఎస్సీ బిల్లులు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందడం చారిత్రాత్మక ఘటన



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో మాజీ జడ్పీ చైర్పర్సన్ జిల్లా కాంగ్రెస్ నాయకురాలు సరితమ్మ ఆదేశానుసారం సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ సమావేశం నందు తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ బిల్లులకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డికి, ధన్యవాదాలు తెలుపుతూ ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిసి, ఎస్సి శ్రేణులు ర్యాలీలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో శతాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న బీసీ ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదం తెలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదం తెలిపి పార్లమెంటుకు పంపించే సందర్భంగా త్వరలోనే బిజెపి ప్రభుత్వం కూడా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ను, ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర లో అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రంగస్వామి గౌడ్, భీంపురం రఘు, జంగిలప్ప,ర్యాలంపాడు లక్ష్మన్న, వానపల్లి ప్రహ్లాద్,ఓబులోనిపల్లి పరుష, మార్లబీడు రాము, గోవిందు, పెద్ద సవరన్న, దరెప్ప,ఏసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి రవి




**కోయిలకొండ మేజర్న్యూస్ :** అన్ని వర్గాల ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ ప్రాధాన్యత కల్పిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కోయిలకొండలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నేతలు కోయిలకొండ చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నేతలైన జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెడ్డి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కందూరులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో బుధవారం స్థానిక నాయకులు, ఎస్సీ కుల పెద్దలు, యువకులు సీఎం రేవంత్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డిలు ఎస్సీ ఏబీ సీ డీ వర్గీకరణ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బిలి నర్సింహ, కర్రెన్న,రామకృష్ణ, మహేష్, రాములు, వెంకటన్న, కృష్ణయ్య, నాగన్న, నాగరాజు, ప్రభాకర్, ఉత్తమ్మ, ఎర్రన్న, గ్రామ కాంగ్రెస్ ప్రసిడెంట్ ఆంజనేయులు గౌడ్, రాములు బుచ్చన్న గౌడ్, మనోహర్, మధురెడ్డి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత చేసిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి



చిత్రపటాలకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు బంక మల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రమేష్ గౌడ్,ఎండి మహేక్,బంక వెంకటయ్య, బంక ఆంజనేయులు,దేవని ఆనంద్,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ, రాజశేఖర్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



**దామరగిద్ద మేజర్న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రంలో బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు.బీసీ లకు చట్టసభల్లో మరియు ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ,తెలంగాణ తల్లి సోనియా గాంధీ, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే డా"చిట్టెం పర్ణిక రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె బాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం చౌరస్తాలో బీసీలకు 42 శాతం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు సీఎం చిత్రపటానికి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.

## మిడ్జిల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ సామాజిక వర్గానికి ఎస్సీ వర్గీకరణ బిల్లు ను మరియు బీసీ సామాజిక వర్గానికి 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించినందున జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పేది కాదని మరియు తెలంగాణ రాష్ట్రము ఇచ్చి తెలంగాణ ఋణము తీర్చుకున్నది. దేశం లో ఎక్కడ బీసీ రిజర్వేషన్ చేయలేదు. కేవలం తెలంగాణ లో 42% బీసీ ల కి రిజర్వేషన్ కల్పించినది. 30 ఏళ్లుగా యస్సీ వర్గీకరణ పోరాటం జరుగుతున్న గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయింది. ఇది చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ అండగా ఉంటుంది జిల్లా కాంగ్రెస్ నాయకుడు సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డిల చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సూర్య మోహన్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో రుణపడి ఉంటుందని అన్నారు తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన బిల్లును ఏకగ్రీవంగా వర్గీకరణ బిల్లు చట్టబద్ధత చేసిన నందుకుగాను యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ యువతకు లక్ష నుండి మూడు లక్షల వరకు రుణాల కోసం 6000 కోట్లు కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల తరబడి ఉన్న సమస్యను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కుల గణన నిర్వహించి బీసీలకు ప్రత్యేక స్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య.మండల అధ్యక్షుడు బెల్లగొంది ఈరన్న.పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. బొంత రాజు.పొలముని రామకృష్ణ.జంగిడి ఆంజనేయులు. కాటికొండ ఆంజనేయులు. టైసన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**దేవరకద్ర మేజర్ న్యూస్** .బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు వంటి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకువచ్చి, వాటిని సభలో ఆమోదింప చేసుకోవడమే కాక బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువకుల స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వారి జీవితాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ.దేవరకద్ర మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో దేవరకద్ర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంజల్ రెడ్డి మరియు బీసీ నాయకులు కోన రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసి, పాలాభిషేకం నిర్వహించి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు ఫారుక్ , జవహర్ , పూజిత, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాము , కె. బాలస్వామి, రామాంజనేయులు , కిరణ్ కుమార్ రెడ్డి, రాంపండు తదితరులు పాల్గొన్నారు...

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అంతా రెడీ



**నర్వ మేజర్‌న్యూస్:** నర్వ మండలకేంద్రంలో ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని ఎంఈఓ రామకృష్ణ తెలిపారు. నర్వ మండల వ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 1) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వ లో 190 మంది విద్యార్థులకు, 2) కే జి బి (జి) విద్యాలయం నర్వలో 160 మంది విద్యార్థులు,3) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదకడుమూరు లో 120 పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశారు. మొత్తం మండల వ్యాప్తంగా 470 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారని ఎంఈఓ రామకృష్ణ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో తగు ఏర్పాట్లును పూర్తి చేశామని, అదేవిధంగా విద్యార్థులు సాకాలంలో హాజరై ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి విజయాన్ని సాధించాలని ఎంఈఓ రామకృష్ణ కోరారు.

## మరికల్ మండల పరిషత్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం.ఎంపీడీవో కొండన్న




**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా మరికల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో కొండన్న చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో కొండన్న మాట్లాడుతూ మరికల్ మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ పావని పంచాయతీ కార్యదర్శులు శైలజ, కవిత కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కృష్ణ మేజర్ న్యూస్** మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం కలెక్టర్ గా నల్లె తరుణ్, జిల్లా విద్యాశాఖాధికారిగా భరత్, మండల విద్యాధికారిగా నల్లె ఎ విత్ర, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా వైష్ణవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగాజి భాగ్య, ఉపాధ్యాయులుగా స్వాతి ,అంజలి ,సంజన ,మూర్తి ,అనిత ,వైష్ణవి ,అనిల్ ,రాధిక ,నందిని, ప్రమీల ,దిలీప్, శృతి ,కుమార్ ,కృష్ణవేణి, సాత్విక ,మహేష్ ,కృష్ణ వర్ధన్, పీఈటీగా మనోజ్, కలెక్టర్ గన్ మెన్ గా మల్లికార్జున్,పిఏ గా లింగప్ప, అటెండర్గా రాము, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, పాఠశాల చైర్మన్ వసంతమ్మ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి ,ఉపాధ్యాయు బృందం అనిత ,అమృత, అశోక్, శరణ్,ప్రియాంక ,సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడం బీసీ సంఘాల పోరాటాల ఫలితమే

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం అమలుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లు పెట్టి ఆమోదించడంలో బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే సాధ్యమైందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ,ఎన్నో ఏళ్లుగా అన్ని రంగాలలో వెనుకబడిన బీసీ వర్గాలకు ఈ బిల్లు తో ఆయన కనీసం ఆర్థికంగా, రాజకీయంగా, విద్య పరంగా, రిజర్వేషన్ల పరంగా ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు..కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేసి బీసీ ల లెక్కలు తీసి అసెంబ్లీ లో 42 శాతం అమలుకు బిల్లు పెట్టడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని ఎమ్మెల్యేలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇదే విధంగా కేంద్ర ప్రభుత్యం పై అన్ని పార్టీల మద్దతు తీసుకొని వత్తిడి తెచ్చి బిల్లు కు చట్ట బద్దత కల్పించి అమలు అయ్యే విధంగా కృషి చేయాలని శ్రీనివాస్ సాగర్ కోరారు. అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని పార్టీలను కలుపుకొని రాజ్యాంగ సవరణ చేసి 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కృషి చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేసిన ఈ కుల గణన బూడిదలో పోసిన పన్నీరు లాగా అవుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిసి బిల్లు అమలుకు కృషి చేయాలని అప్పుడే బీసీల పట్ల మీ చిత్తశుద్ధి బయటపడుతుందన్నారు. కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఈ బీసీ బిల్లుకు అందరు కృషిచేసి బీసీలకు నైతికంగా మద్దతు పలకాలని అప్పుడే అన్ని రంగాలలో బీసీలు ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు అశ్విని సత్యం, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ విశ్వనాథ్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ పి. కేశవులు, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వీరప్ప, ముదిరాజ్ సంఘం నాయకులు భీమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాచాల యుగంధర్ గౌడ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు

### - బిసి పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యాక్షులు సయ్యద్ గూడూషా

**మదనాపురం మేజర్ న్యూస్ :** కొందరు సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తూ బట్ట కాల్చి మీనేస్తే.. చూస్తూ ఊరికే ఉంటామనుకొని భ్రమ పడుతున్నారు సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేసిన వారిపై ప్రతి మండల, జిల్లా కేంద్రాల పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ చేయడంతో పాటు వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తాం మీకు దమ్ము ధైర్యం ఉంటే ఆరోపణ నిరూపించండి. అంతేకానీ ఇష్టం వచ్చినట్లు మీ పేర్లు రాయకుండా గాలి వార్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే తాటతీస్తాం.. గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ.. బీసీ ఉద్యమాలు చేస్తూ బీసీల చైతన్యం కోసం అనేక ఉద్యమాలు చేస్తూ...అక్రమ కేసులు ఎదుర్కుంటూ.. వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతున్న వ్యక్తి రాచాల యుగంధర్ గౌడ్ లేనిపోని ఆరోపణలు చేస్తే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు అని సయ్యద్ గూడూషా అన్నారు.

## మిడ్జిల్ మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### -మిడ్జిల్ మండల కేంద్రంలో వర్గీకరణ సంబరాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు చౌరస్తా లో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగాళ్ల సురేష్ మాదిగ అధ్యక్షతన... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సాధించిన ఎస్సీ వర్గీకరణ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా ఎస్సీల వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేస్తూ అనేక అవమానాలు ఎదుర్కొంటూ మాదిగ జాతికి దక్కాల్సిన న్యాయమైన హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి ఈరోజు వర్గీకరణ సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మాదిగ అమరవీరులను స్మరించుకొని, బాణసంచా కాల్చి స్వీట్లు తినిపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగాళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ.... ఎస్సీ లలో అనేక అసమానతలు గత డెబ్బై సంవత్సరాలుగా మాదిగలు అనేక ఇబ్బందులు పడుతూ దక్కాల్సిన వాటా దక్కకుండా అనేక సందర్భాల్లో తమ ఆవేదనను చెప్పుకోనికి సరైన నాయకుడు లేక చింతిస్తున్న సందర్భంలో 70 ఏళ్ల అన్యాయానికి 30 ఏళ్ల పోరాటం తోడై నేడు మూడు గ్రూపుల వర్గీకరణ సాధించడం జరిగింది. మూడు అక్షరాల మాదిగ అనే పదానికి మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాటం చేసి తీరా వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఈ వర్గీకరణ పూర్తిగా మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే అని మాదిగ జాతి మనస్ఫూర్తిగా విశ్వసిస్తుంది. అంతేగాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా మాదిగలకు దక్కాల్సిన వాటాను కుదించి మాలలకు న్యాయం చేకూర్చే విధంగా ఈ వర్గీకరణ చేయడం జరిగింది భవిష్యత్తులో తమ తప్పుని సరిదిద్దుకొని మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ కోటాను పెంచి న్యాయం చేయాలని కోరడం జరిగింది...వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో పెట్టిన సందర్భంగా మాదిగ అమరవీరులను స్మరించుకొని, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యం యస్ పి ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ టైగర్ జంగయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి శివ మాదిగ, గణేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బరిగెల దానెల, బరిగెలా బాలయ్య, బరిగేలా బుచ్చయ్య,బరిగెలా వెంకటయ్య, దేవయ్య,రాములు ,బాలు,రాజేశ్వర్, పల్లె తిరుపతి, జహీర్, కావలి వెంకటయ్య,బరిగెల సురేష్,రవీంద్ర, భీమ్ రాజ్ ప్రెస్,రాజు,వంశి,భీమయ్య,మరుశురాం,రాజు,ధనరాజ్, అంజి,మల్లేష్, పుర్రు,నరసింహ,క్రాంతి,నరేష్,అంజి,నాగేష్,చంటి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్టర్ ఇసుక స్థావరాలు గుర్తింపు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట శివారు చెన్నూరు వాగులో మూడు ఫిల్టర్ ఇసుక స్థావరాలను గుర్తించినట్లు తాసిల్దార్ తిలక్ రెడ్డి తెలిపారు దాదాపు 70 లేదా80 ట్రాక్టర్లు ఉండవచ్చునన ఈ విషయంపై మైనింగ్ అధికారులకు రిపోర్ట్ చేసినట్లు ఆయన తెలిపారు

